జాతీయ తెలుగు దినపత్రిక
RNI - TGTEL/25/A0348
# సందేశం టైమ్స్
నిజం దాగదు – వార్త ఆగదు
సందేశం టైమ్స్
జాతీయ తెలుగు దిన పత్రిక
ప్రచురణ : TG / AP. సోమవారం, డిసెంబర్ 29, 2025
సంపుటి 01, సంచిక 213, పేజీలు 04.



## పుల్కల్ గ్రామం లో పంట పొలంలో వంగిన విద్యుత్ స్తంభాలు పట్టించుకోని విద్యుత్ అధికారులు

### కలెక్టర్ దృష్టికి తీసుకెళ్తామని రైతుల ఆగ్రహం

సందేశం టైమ్స్:సంగారెడ్డి జిల్లా ప్రతినిధి 29డిసెంబర్

సంగారెడ్డి జిల్లా పుల్కల్ మండల కేంద్రంలోని పుల్కల్ గ్రామానికి చెందిన రైతు మన్నే మల్లమ్మ – విఠల్ భూమి సర్వే నంబర్ 111/ఆ లో ఉన్న 2.02 ఎకరాల (రెండు ఎకరాల రెండు గుంటలు) పంట పొలంలో విద్యుత్ స్తంభాలు పక్కకు వంగి ఉండటంతో పంట సాగు చేయడం కష్టంగా మారింది.పంట పొలంలో ఉన్న కరెంటు స్తంభాలకు సిమెంటు పూర్తిగా రాలిపోయి, ఇనుప స్తంభాలు బయటకు కనిపిస్తున్నాయి. వర్షాకాలంలో వరి పంట వేసిన అనంతరం పొలంలో దిగిన సమయంలో కరెంట్ షాక్ తగలడంతో రైతు ప్రాణాపాయ పరిస్థితిని ఎదుర్కొన్నట్లు తెలుస్తోంది.ఈ సమస్యపై పలుమార్లు విద్యుత్ అధికారులకు ఫిర్యాదు చేసినప్పటికీ ఇప్పటివరకు ఎలాంటి చర్యలు తీసుకోలేదని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న అధికారుల వైఖరిపై తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేసిన రైతులు, ఈ అంశాన్ని జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్తామని హెచ్చరిస్తున్నారు.ఈ సమస్యపై స్పందించిన రైతులు మన్నే మల్లమ్మ, మన్నే నర్సమ్మ, మన్నే మారుతి, మన్నే విఠల్, మన్నే సోమేశ్వర్ మాట్లాడుతూ, వెంటనే విద్యుత్ స్తంభాలను మరమ్మతులు చేసి ప్రాణ నష్టం జరగకుండా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.



## తెలంగాణ రాష్ట్ర మన ముదిరాజ్ మహాసభ రాష్ట్ర ఉపాధ్యక్షులుగా భాష బోయిన భాస్కర్ ముదిరాజ్

సందేశం టైమ్స్ : సూర్యాపేట జిల్లా కోదాడ మండలం ఎర్రవరం గ్రామానికి చెందిన భాష బోయిన భాస్కరరావు ను హైదరాబాదులో జరిగిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో మన ముదిరాజ్ మహాసభ రాష్ట్ర ఉపాధ్యక్షులుగా ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగినది రాష్ట్ర అధ్యక్షులు చొప్పరి శంకర్ ముదిరాజ్ చేతుల మీదుగా నియామక పత్రము అందజేయడం జరిగినది ఇట్టి కార్యక్రమంలో భాష బోయిన భాస్కరరావు మాట్లాడుతూ రాష్ట్రంలో ఉన్న ముదిరాజులను ఒక తాటిపై తీసుకొని వచ్చి నిద్ర సంఘమును బలోపేతం చేస్తానని ముదిరాజులను బిసి-డి నుంచి ఏలోకి మార్చుటకు గాను ముదిరాజులకు ప్రత్యేకమైన కార్పొరేషన్ ఏర్పాటు చేయుటకు మత్స్య సహకార సంఘాలను బలోపేతం చేయుటకు కృషి చేస్తానని వారు అన్నారు నా నియమకానికి వారు అన్నారుసహకరించిన మనముదిరాజ్ సంఘం రాష్ట్ర అధ్యక్షులు చొప్పరి శంకర్ ముదిరాజు మరియు ముదిరాజ్ సంఘం రాష్ట్ర నాయకులు చార్మినార్ ఏసీపీ మాజీ బుడిగి అంజయ్య వాయిల సింగారం మత్స్య సహకార సంఘం మాజీ చైర్మన్ గుండ్లపల్లి వెంకన్న బోళ్ల కరుణాకర్ తమ్మనబోయిన గోపి రాజు తదితరులు పాల్గొన్నారు.

## బంగారమ్మ తల్లి జాతర ఉత్సవాలకు హాజరైన ముఖ్య నాయకులు





సందేశం టైమ్స్:సంగారెడ్డి నియోజకవర్గ ఇన్చార్జి డిసెంబర్ 28 ఈరోజు మెదక్ జిల్లా శివంపేట మండల్ తిమ్మాపూర్ గ్రామంలో జాతర మహోత్సవాలు ఘనంగా నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన వనంలో కొలుదీరినటువంటి శ్రీశ్రీశ్రీ బంగారమ్మ తల్లినీ దర్శించుకున్న మెదక్ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్ పర్సన్ చిలుముల సుహాసిని రెడ్డి గారు. మెదక్ జిల్లా అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్ గారు. ఎన్నికల ఇన్చార్జి వరప్రసాద్ గారు.ప్రముఖ సంఘ సేవకులు కాంగ్రెస్ నాయకులు బండారి గంగాధర్. శివంపేట మండల అధ్యక్షులు కొడకంచి సుదర్శన్ గౌడ్ గారు. అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి దర్శనం చేసుకోవడం జరిగింది ఈ కార్యక్రమంలో తిమ్మాపూర్ గ్రామ సర్పంచ్ గుణం గారి రాజు గారు. రెడ్డిపల్లి సర్పంచ్ అశోక్ &అనిత గౌడ్ గారు. అశోక్. కుమ్మరి నాగరాజు. కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు....

## వట్పల్లి మండల్ మర్వేల్లి గ్రామ అభివృద్ధి పనులకు సోమవారం నాడు శంకుస్థాపన

### ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజానర్సింహా సహకారంతో మంజూరు

### కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని సర్పంచ్ చిన్నపట్ల మల్లేశ్వరి పిలుపు



సందేశం టైమ్స్:సంగారెడ్డి జిల్లా ప్రతినిధి సంగారెడ్డి జిల్లా వట్పల్లి మండలం పరిధిలోని మరవెల్లి గ్రామంలో రేపు (తేది: 29-12-2025, సోమవారం) ఉదయం 10 గంటలకు గ్రామాభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన కార్యక్రమం నిర్వహించనున్నట్టు సర్పంచ్ చిన్నపట మల్లేశ్వరి, ఉపసర్పంచ్, వార్డు సభ్యులు తెలియజేశారు.మన రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజానర్సింహా గారి సహకారంతో మర్వేల్లి గ్రామానికి ప్రభుత్వం కీలక అభివృద్ధి పనులను మంజూరు చేసింది. ఇందులో 1. రైతులకు ధాన్య నిల్వ కోసం ఒక గోదాము,

2. మహిళల అభివృద్ధి కోసం రెండు ఐకేపీ (IKP) సెంటర్లు 3. పి హెచ్ సి సబ్ సెంటర్ బిల్డింగ్ మంజూరు కేటాయించబడినట్లు గ్రామ పాలకవర్గం వెల్లడించింది.ఈ అభివృద్ధి కార్యక్రమాలు గ్రామ భవిష్యత్తుకు ఎంతో ఉపయోగకరంగా ఉంటాయని పేర్కొంటూ, గ్రామస్తులు అందరూ పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని సర్పంచ్ చిన్నపట్ల మల్లేశ్వరి కోరారు.

## ఉపాధి హామీపథకంలో గాంధీ పేరు తొలగించడం పై కాంగ్రెస్ పార్టీ శ్రేణులు నిరసన

### భారీ ర్యాలీలు ధర్నా కార్యక్రమాలు



సందేశం టైమ్స్:సంగారెడ్డి జిల్లా ప్రతినిధి 29డిసెంబర్ సంగారెడ్డి జిల్లా అందోల్ లో కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు పర్వదినాన్ని పురస్కరించుకొని ఆదివారం ఆందోల్ నియోజకవర్గం పరిధిలోని అందోల్ జోగిపేట మున్సిపల్ పరిధితో పాటు ఉమ్మడి పుల్కల్, టేక్మాల్, అల్లాదుర్గం, రాయికోడ్, మునిపల్లి మండలాల్లో వ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావం సందర్భంగా పార్టీ జెండాను ఆవిష్కరించిన ఆవిర్భావ దినోత్సవ వేడుకను కాంగ్రెస్ శ్రేణులు ఘనంగా జరిపారు. ఈ సందర్భంగా ఆందోల్ ఎమ్మెల్యే, రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ ఆదేశానుసారం పేదలకు, గ్రామీణ ప్రాంత కూలీలకు ఎంతో భరోసాగా ఉన్న ఉపాధిహామీ పథకాన్ని నిర్వీర్యం చేసే కుట్రలో భాగంగా మహాత్మా గాంధీ పేరు తొలగించడంపై కేంద్రం ప్రభుత్వం వైఖరికి నిరసనగా ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు గాంధీ చిత్రపటలతో పీఎం డౌన్ డౌన్,ఉపాధిహామీ పథకాన్ని నిర్వీర్యం చేయొద్దని నినాదాలు చేస్తూ ర్యాలీ నిర్వహించి నిరసన వ్యక్తం చేశారు.




### వివరాలు వెల్లడించిన జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్ ఐపిఎస్

## సిగాచి పరిశ్రమ మేనేజింగ్ డైరెక్టర్ & చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ - అమిత్ రాజ్ సిన్హా అరెస్ట్ జుడీషియాల రిమాండుకు తరలింపు..

సందేశం టైమ్స్:సంగారెడ్డి జిల్లా ప్రతినిధి 29డిసెంబర్ పాశమైలారం పారిశ్రామిక వాడలోని, సిగాచి పరిశ్రమలో సంభవించిన అగ్ని ప్రమాదం ఘటనపై భానూర్ పోలీస్ స్టేషన్లో క్రైమ్ నెం.184/2025, BNS సెక్షన్లు 105, 110, 118(1), 118(2) ప్రకారం కేసు నమోదు చేయడం జరిగింది..ఇన్వెస్టిగేషన్ లో భాగంగా నిందితుడైన సిగాచి పరిశ్రమ మేనేజింగ్ డైరెక్టర్ & చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ - అమిత్ రాజ్ సిన్హా ను నిన్న తేది: 27.12.2025 సాయంత్రం అరెస్ట్ చేసి, జుడీషియల్ రిమాండుకు తరలించడం జరిగింది. అరెస్ట్ అనంతరం గౌరవ న్యాయస్థానం నిందితుడిని 14 రోజుల జుడీషియల్ రిమాండుకు (Judicial Custody) ఆదేశించడం జరిగింది. ఈ కేసుకు సంబంధించి దర్యాప్తు ఇంకా కొనసాగుతోందని ఎస్పీ తెలియజేశారు.




పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దాకూరి వెంకటేశం

## ఉపాధిహామీ పథకంకు మహాత్మాగాంధీ పేరు కొనసాగించాలి

సందేశం టైమ్స్ అందోల్నియోజకవర్గం ఇంచార్జ్ ఆదివారం నాడు జోగిపేట పట్టణములో పట్టణ కాంగ్రెస్ కార్యాలయము నుండి గాంధీ పార్క్ వరకు ర్యాలీగా వెళ్ళి జాతీయ ఉపాధి పథకం పేరు మార్పు గురించి కాంగ్రెస్ పార్టీ శ్రేణులు భారీఎత్తున నిరసన కార్యక్రమము చేపట్టారు ఈ సందర్భంగా పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దాకూరి వెంకటేశం మాట్లాడుతూ దేశములో యూపీఏ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశ పెట్టిన జాతీయ ఉపాధి హామీ పథకం ను ఉద్దేశపూర్వకంగానే కుట్రపూరితంగా బీజేపీ ప్రభుత్వం మహాత్మాగాంధీ పేరు తొలగించి మహాత్ముణ్ణి అవమానపరిచారు అన్నారు ఈ పథకాన్ని శాశ్వతముగా తీసివేసి గ్రామీణ కూలీల పొట్టకొట్టాలి అని చూస్తున్నారు అన్నారు ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం మనసు మార్చుకొని గ్రామీణ కూలీల కోసం పథకాన్ని యధావిధిగా మహాత్మాగాంధీ జాతీయ ఉపాధి హామీ పథకంగా కొనసాగించాలి అని డిమాండు చేశారు ఈ కార్యక్రమములో మార్క్ పెడ్ డైరెక్టర్ జగన్మోహన్ రెడ్డి,మండల పార్టీ అధ్యక్షులు శివరాజ్,మాజీ కౌన్సిలర్స్ సురేందర్ గౌడ్,దాకూరి శంకర్,నాగరాజు నాని,పట్లోళ్ల ప్రవీణ్,పిట్ల లక్ష్మణ్,చందర్, శరత్ బాబు, ఆత్మ కమిటీ సభ్యులు చిట్కాల మధు యాదయ్య ఖలీద్,నాయకులు దాకూరి శ్రీనివాస్ కోశికె రాజశేఖర్ గుర్రపు కృష్ణ బేగారి అనిల్,జీషాన్, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు మల్లేశం,ప్రవీణ్,మండల పార్టీ నాయకులు, నూతనంగా ఎన్నికైన సర్పంచులు నాయకులు పెద్దఎత్తున పాల్గొన్నారు.

### సంగారెడ్డి ఉపాధి హామీ పథకాన్ని బలహీనపరుస్తున్న మోడీ ప్రభుత్వంపై నిరసన

## అల్లాదుర్గంలో కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు మహాత్మా గాంధీ విగ్రహం వద్ద పూలమాల వేసి ఆందోళన

సందేశం టైమ్స్:సంగారెడ్డి జిల్లా ప్రతినిధి 29డిసెంబర్ కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం (NREGS) ను బలహీనపరుస్తూ మార్పులు చేయడాన్ని వ్యతిరేకిస్తూ, ఈరోజు అల్లాదుర్గం మండలంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించారు.రాష్ట్ర వైద్య, ఆరోగ్యశాఖ మంత్రి, బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి దామోదర్ రాజనర్సింహ గారి మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా జెండా ఆవిష్కరణ కార్యక్రమం జరిగింది.జెండా ఆవిష్కరణ అనంతరం అల్లాదుర్గం మెయిన్ రోడ్డు నుంచి బస్ స్టాండ్ వరకు పాదయాత్ర చేపట్టి, అల్లాదురు గ్రామంలోని మహాత్మా గాంధీ విగ్రహానికి పూలమాల వేసి నిరసన తెలిపారు.ఈ సందర్భంగా అల్లాదుర్గం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొప్పుల శేషారెడ్డి మాట్లాడుతూ, పేదలకు పెన్నిధిగా తొలగించే ప్రయత్నం చేయడం సిగ్గుచేటు. కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన ప్రజా సంక్షేమ పథకాలను బీజేపీ ప్రభుత్వం నిర్వీర్యం చేయడం తగదు” అని తీవ్రంగా విమర్శించారు.ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు సుభాష్ రావు, ఎస్సీ సెల్ జిల్లా ఉపాధ్యక్షులు బలరాం, మండల ప్రధాన కార్యదర్శి బాలకిషన్, నూతన సర్పంచులు శ్రీనివాస్ రెడ్డి, హరికృష్ణ, శశిధర్ రెడ్డి, వీరన్న, మన్య నాయక్, తదితరులు అలాగే రమ్య భూమ్ రెడ్డి, రేణుక సిద్ధు, కవిత విట్టల్, ప్రేమ్ సెట్, మాజీ ఎంపిటీసీ విట్టల్ రెడ్డి, శేఖర్ పటేల్, కొంక శ్రీశైలం, సాయిబాబా, సదానందం, నర్సింలు, కిసాన్ సెల్ అధ్యక్షుడు బేతయ్య, మైనార్టీ సెల్ అధ్యక్షుడు అబ్దుల్ షుకూర్, సోషల్ మీడియా విభాగం నుంచి జైపాల్, తదితర నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

తెలంగాణ

## మూడవ తెలంగాణ శాసనసభ ఏడవ సమావేశం ప్రారంభం

# అసెంబ్లీ ముందు పలు కీలక ఆర్డినెన్సులు, ఆడిట్ నివేదికలు ఉంచిన ప్రభుత్వం

హైదరాబాద్, డిసెంబర్ 29 (సందేశం టైమ్స్):
మూడవ తెలంగాణ శాసనసభ ఏడవ సమావేశాలు సోమవారం ఉదయం 10.30 గంటలకు ప్రారంభమయ్యాయి. ఏడవ సమావేశాల తొలి రోజున ప్రభుత్వం కీలకమైన పలు ఆర్డినెన్సులు, ఆడిట్ నివేదికలు మరియు వార్షిక నివేదికలను సభ ముందు ఉంచింది.
గౌరవ ముఖ్యమంత్రి శ్రీ ఏ. రేవంత్ రెడ్డి భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 213(2)(a) ప్రకారం జారీ చేసిన పలు ఆర్డినెన్సుల ప్రతులను శాసనసభ ముందు ఉంచారు. ఇందులో తెలంగాణ గూడ్స్ అండ్ సర్వీసెస్ ట్యాక్స్ (సవరణ) ఆర్డినెన్స్ – 2025, గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ (సవరణ) ఆర్డినెన్స్ – 2025, తెలంగాణ మున్సిపాలిటీస్ (రెండవ సవరణ) ఆర్డినెన్స్ – 2025, అలాగే జీహెచ్ఎంసీ (రెండవ సవరణ) ఆర్డినెన్స్ – 2025 ఉన్నాయి.
అలాగే కేంద్ర మానవ వనరుల అభివృద్ధి మంత్రిత్వ శాఖ మార్గదర్శకాల ప్రకారం తెలంగాణ సమగ్ర శిక్ష (TSS) – 2023-24 మరియు PM SHRI (పీఎం స్కూల్ ఫర్ రైజింగ్ ఇండియా) – 2023-24 ఆర్థిక సంవత్సరాలకు సంబంధించిన ఆడిట్ నివేదికలను కూడా ముఖ్యమంత్రి సభ ముందు ఉంచారు.
గౌరవ ఉప ముఖ్యమంత్రి శ్రీ భట్టి విక్రమార్క మల్లు ప్రభుత్వ సేవలలో నియామకాల నియంత్రణ, సిబ్బంది నమూనా మరియు వేతన నిర్మాణానికి సంబంధించిన సవరణ ఆర్డినెన్స్ – 2025తో పాటు రెండవ సవరణ ఆర్డినెన్స్ – 2025 ప్రతులను సభ ముందు ఉంచారు.
పంచాయతీ రాజ్, గ్రామీణ అభివృద్ధి (గ్రామీణ నీటి సరఫరా సహా), మహిళా & శిశు సంక్షేమ శాఖ మంత్రి శ్రీమతి అనసూయ సీతక్క దానసరి తెలంగాణ పంచాయతీ రాజ్ (మూడవ సవరణ) ఆర్డినెన్స్ – 2025ను సభ ముందుంచగా, పంచాయతీ రాజ్ చట్టం–2018 ప్రకారం జారీ చేసిన G.O.Ms.No.35కు సంబంధించిన గెజిట్ నోటిఫికేషన్ల ప్రతులను కూడా సభకు సమర్పించారు.
వ్యవసాయం, మార్కెటింగ్, సహకార, చేనేత & వస్త్ర పరిశ్రమల శాఖ మంత్రి శ్రీ తుమ్మల నాగేశ్వరరావు తెలంగాణ ఉద్యానవన అభివృద్ధి కార్పొరేషన్ లిమిటెడ్‌కు సంబంధించిన 2022–23 నుండి 2023–24 సంవత్సరాల వార్షిక నివేదికలు మరియు లెక్కల ప్రతులను సభ ముందు ఉంచారు.
మాజీ ఎమ్మెల్యేలకు సంతాప తీర్మానాలు
ఈ సందర్భంగా సభలో రెండు సంతాప తీర్మానాలను అధ్యక్షుడు చదివి వినిపించారు.
సూర్యాపేట శాసనసభ నియోజకవర్గం నుంచి మాజీ ఎమ్మెల్యే శ్రీ రామరెడ్డి దామోదర్ రెడ్డి మరియు చేవెళ్ల శాసనసభ నియోజకవర్గం నుంచి మాజీ ఎమ్మెల్యే శ్రీ కొండ లక్ష్మా రెడ్డిల మరణాల పట్ల శాసనసభ తన లోతైన సంతాపాన్ని వ్యక్తం చేస్తూ, వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేసింది.




### పెళ్లి ముగిసేలోపే కాపురానికి ముగింపు

## 24 గంటల్లోనే విడాకులకు కోర్టు మెట్లెక్కిన జంట

సందేశం టైమ్స్ : పూణేలో ఆశ్చర్యకరమైన ఘటన చోటుచేసుకుంది. వివాహ బంధంలోకి అడుగుపెట్టిన కేవలం 24 గంటలకే ఓ నూతన దంపతులు విడాకుల కోసం కోర్టును ఆశ్రయించారు. పెళ్లైన వెంటనే కాపురం ఎలా ఉండాలి, భవిష్యత్ జీవన విధానం ఏంటి అనే అంశాలపై తీవ్ర విభేదాలు తలెత్తినట్లు తెలుస్తోంది.ఇద్దరి మధ్య ముందే చర్చించుకోని విషయాలు పెళ్లి తర్వాత బయటపడటంతో పరిస్థితి ఉద్రిక్తంగా మారింది. పరస్పర అవగాహన కుదరకపోవడంతో కలిసి జీవించడం సాధ్యం కాదని నిర్ణయించుకున్న జంట, పరస్పర అంగీకారంతో విడాకుల పిటిషన్ దాఖలు చేసింది.ఈ ఘటన ప్రస్తుతం సామాజిక మాధ్యమాల్లో చర్చనీయాంశంగా మారింది. పెళ్లికి ముందు సరైన అవగాహన, ఆలోచనల సరితూగుదల ఎంత ముఖ్యమో మరోసారి ఈ సంఘటన స్పష్టం చేస్తోందని నిపుణులు వ్యాఖ్యానిస్తున్నారు.

హైదరాబాద్

## ఫిల్మ్ ఛాంబర్ ఎన్నికల్లో ప్రోగ్రెసివ్ ప్యానల్ హవా

# నూతన అధ్యక్షుడిగా సురేష్‌బాబు ఎన్నిక.

హైదరాబాద్, (సందేశం టైమ్స్):
హైదరాబాద్‌లో నిర్వహించిన ఫిల్మ్ ఛాంబర్ ఆఫ్ కామర్స్ ఎన్నికల్లో ప్రోగ్రెసివ్ ప్యానల్ స్పష్టమైన ఆధిక్యం సాధించింది. మొత్తం 44 స్థానాలకు గాను ప్రోగ్రెసివ్ ప్యానల్ 28 స్థానాలు గెలుచుకోగా, మన ప్యానల్ 15 స్థానాల్లో విజయం సాధించింది.
సెక్టార్‌వారీగా పరిశీలిస్తే —
ప్రొడ్యూసర్స్ సెక్టార్‌లో మన ప్యానల్ నుంచి 7 మంది గెలుపొందగా, ప్రోగ్రెసివ్ ప్యానల్ నుంచి 5 మంది విజయం సాధించారు.
ఎగ్జిబిటర్స్ సెక్టార్‌లో ప్రోగ్రెసివ్ ప్యానల్ ఆధిపత్యం కొనసాగిస్తూ 14 స్థానాలు గెలుచుకోగా, మన ప్యానల్ నుంచి కేవలం ఇద్దరు మాత్రమే విజయం సాధించారు.
స్టూడియో సెక్టార్‌లో ప్రోగ్రెసివ్ ప్యానల్ నుంచి ఒకరు, మన ప్యానల్ నుంచి ముగ్గురు గెలుపొందారు.
డిస్ట్రిబ్యూషన్ సెక్టార్‌లో ప్రోగ్రెసివ్ ప్యానల్ నుంచి 8 మంది, మన ప్యానల్ నుంచి 3 మంది ఎన్నికయ్యారు.
నూతన కార్యవర్గం ఎంపిక
ఈ ఎన్నికల అనంతరం ఫిల్మ్ ఛాంబర్ నూతన అధ్యక్షుడిగా ప్రముఖ నిర్మాత సురేష్‌బాబు ఎన్నికయ్యారు.
ఉపాధ్యక్షులుగా నాగవంశీ, దామోదర్ ప్రసాద్, జనరల్ సెక్రటరీగా అశోక్‌కుమార్,ట్రెజరర్‌గా ముత్యాల రాందాస్ బాధ్యతలు చేపట్టనున్నారు.
విశ్లేషణఎగ్జిబిటర్స్, డిస్ట్రిబ్యూషన్ సెక్టార్లలో ప్రోగ్రెసివ్ ప్యానల్‌కు లభించిన స్పష్టమైన మద్దతు, ఛాంబర్‌లో వారి ప్రభావాన్ని మరింత బలపరిచింది. నిర్మాతల విభాగంలో మాత్రం మన ప్యానల్ గట్టిగా పోటీ ఇచ్చినప్పటికీ, మొత్తంగా ప్రోగ్రెసివ్ ప్యానల్ ఆధిపత్యం కొనసాగింది. కొత్త కార్యవర్గంతో ఫిల్మ్ ఇండస్ట్రీ సమస్యల పరిష్కారానికి మరింత వేగం వచ్చే అవకాశం ఉందని సినీ వర్గాలు అభిప్రాయపడుతున్నాయి.

**Top News**

# ఏపీలో ఐదుగురు సీనియర్ ఐఏఎస్‌లకు పదోన్నతులు

## 2010 బ్యాచ్ అధికారులకు ప్రభుత్వ కార్యదర్శి హోదా
## కార్మిక శాఖ కమిషనర్‌గా గంధం చంద్రుడుకు కొత్త బాధ్యతలు

సందేశం టైమ్స్ : జనవరి 1, 2026 నుంచి అమల్లోకి రానున్న ఉత్తర్వులు

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం రాష్ట్రంలో పనిచేస్తున్న ఐదుగురు సీనియర్ ఐఏఎస్ అధికారులకు పదోన్నతి కల్పించింది. 2010 బ్యాచ్‌కు చెందిన ఈ అధికారులకు ప్రభుత్వ కార్యదర్శి హోదాకు సమానమైన సూపర్ టైమ్ స్కేల్ (పే మ్యాట్రిక్స్ లెవల్-14) ఇస్తూ శుక్రవారం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. విజయానంద్ జీవో జారీ చేశారు. ఈ పదోన్నతులు 2026 జనవరి 1వ తేదీ నుంచి అమల్లోకి రానున్నాయి.ప్రభుత్వ ఉత్తర్వుల ప్రకారం పదోన్నతి పొందిన వారిలో చదలవాడ నాగరాణి, డాక్టర్ నారాయణ భరత్ గుప్తా, ఆమ్రపాలి కాట, జె. నివాస్, గంధం చంద్రుడు ఉన్నారు. పరిపాలనలో భాగంగా చేపట్టే సాధారణ ప్రక్రియలోనే ఈ పదోన్నతులు కల్పించినట్లు ప్రభుత్వం పేర్కొంది.పదోన్నతి పొందినప్పటికీ కొందరు అధికారులు తమ పాత పోస్టుల్లోనే కొనసాగనున్నారు. పశ్చిమ గోదావరి జిల్లా కలెక్టర్‌గా చదలవాడ నాగరాణి, ఏపీ పర్యాటక అభివృద్ధి సంస్థ వీసీ, ఎండీగా ఆమ్రపాలి కాట తమ ప్రస్తుత బాధ్యతల్లోనే కొనసాగుతారు. డాక్టర్ నారాయణ భరత్ గుప్తా పదవిని కమిషనర్ ఆఫ్ కాలేజియేట్ ఎడ్యుకేషన్‌గా పునర్వ్యవస్థీకరించారు. గంధం చంద్రుడుకు కార్మిక శాఖ కమిషనర్‌గా ప్రభుత్వం కొత్త బాధ్యతలు అప్పగించింది. ఇప్పటివరకు ఆ పోస్టులో పూర్తి అదనపు బాధ్యతలు నిర్వర్తిస్తున్న ఎం.వి. శేషగిరి బాబు నుంచి ఆయన బాధ్యతలు స్వీకరిస్తారు. జె. నివాస్‌కు సూపర్ టైమ్ స్కేల్ పదోన్నతి కల్పించగా, ఆయనకు కేటాయించే పోస్టింగ్‌పై త్వరలో ఉత్తర్వులు వెలువడనున్నాయి. అవసరమైన చోట పోస్టుల అప్‌గ్రేడేషన్, కేడర్ సమానత్వం కోసం ప్రత్యేక ఉత్తర్వులు జారీ చేస్తామని సీఎస్ విజయానంద్ తెలిపారు.





# ఐఎన్ఎస్ వాఘ్‌షీర్ సబ్ మెరైన్ లో ద్రౌపది ముర్ము
# కల్వారి క్లాస్ సబ్ మెరైన్ లో ప్రయాణించిన రెండో రాష్ట్రపతి

సందేశం టైమ్స్ : కర్ణాటకలోని కార్వార్ నౌకాదళ స్థావరంలో జలాంతర్గామిలోకి ఎంట్రీ గతంలో భారత రాష్ట్రపతి హోదాలో ఈ సబ్ మెరైన్ లో ప్రయాణించిన అబ్దుల్ కలాం భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఈ రోజు ఉదయం నౌకాదళ జలాంతర్గామిలో ప్రయాణించారు. కర్ణాటకలోని కార్వార్ నౌకాదళ స్థావరానికి చేరుకున్న రాష్ట్రపతి.. నేవీకి చెందిన కల్వారి క్లాస్ సబ్ మెరైన్ 'ఐఎన్ఎస్ వాఘ్‌షీర్' లో ప్రయాణించారు. రాష్ట్రపతి ద్రౌపది ముర్ము వెంట నేవీ చీఫ్ అడ్మిరల్ దినేశ్ కె. త్రిపాఠి కూడా ఉన్నారు. కల్వారి క్లాస్ సబ్‌మెరైన్ లో ప్రయాణించిన రెండో రాష్ట్రపతిగా ద్రౌపది ముర్ము నిలిచారు.గతంలో అబ్దుల్ కలాం రాష్ట్రపతిగా ఉన్న సమయంలో కల్వారి క్లాస్ సబ్‌మెరైన్ లో ప్రయాణించారు. ఇదిలా ఉండగా, ద్రౌపది ముర్ము ఇటీవల హర్యానాలోని అంబాలా ఎయిర్ ఫోర్స్ స్టేషన్ ను సందర్శించిన విషయం తెలిసిందే. అక్కడ వైమానిక దళానికి చెందిన యుద్ధ విమానం రఫేల్ లో ఆమె ప్రయాణించారు.

## తెలంగాణ హైదరాబాద్

సందేశం టైమ్స్ : తెలంగాణ విద్యా విధానం (TEP)–2025పై కీలక సమావేశం

- తెలంగాణ విద్యా విధానం (TEP)–2025 రూపకల్పన, అమలుకు సంబంధించిన అంశాలపై చర్చించేందుకు ....

*తెలంగాణ ప్రభుత్వ సలహాదారు, TEP–2025 ఛైర్‌పర్సన్ అయిన Dr. K. Keshava Rao అధ్యక్షతన ముఖ్యమైన సమావేశం నిర్వహించనున్నారు.*

*ఈ సమావేశం- వేదిక:*

- డిసెంబర్ 29, 2025 (సోమవారం) న
- ఉదయం 10.00 గంటల నుండి
- హైదరాబాద్‌లోని MCRHRD, కౌటిల్య హాల్‌లో జరుగనుంది. ఈ సమావేశానికి గుర్తించబడిన జిల్లా విద్యాశాఖ అధికారులు (DEOs), ప్రభుత్వ ఉన్నత పాఠశాలల హెడ్‌మాస్టర్లు (GHMs), స్కూల్ అసిస్టెంట్లు, ప్రైమరీ స్కూల్ హెడ్‌మాస్టర్లు (PS HMs) మరియు సెకండరీ గ్రేడ్ టీచర్లు (SGTs) హాజరుకానున్నారు. సమావేశంలో తెలంగాణ విద్యా విధానం–2025కు సంబంధించిన విధాన పరమైన అంశాలు, పాఠశాల స్థాయి సవాళ్లు, బోధన–అభ్యాస నాణ్యత మెరుగుదల, విద్యా సంస్కరణల అమలుపై అభిప్రాయాలు, సూచనలు సేకరించనున్నారు.

పత్రిక పేరు : సందేశం టైమ్స్ (Sandesham Times) రిజిస్ట్రేషన్ నం. : TGTEL/25/A0348 , టైటిల్ కోడ్ : Sandhesham Times.ప్రచురణ స్థలం :3- 82 వాయిల సింగారం, అనంతగిరి మండలం,సూర్యాపేట జిల్లా, తెలంగాణ – 508206, ప్రచురణకర్త (Publisher): మద్దినేని నాగేశ్వర రావు, సంపాదకులు (Editor) : కాసే అమృత,మొబైల్ : 9052045435, ఈ–మెయిల్ : sandeshamtimes@gmail.com, వెబ్‌సైట్ : www.sandeshamtimes.com,ముద్రణ (Printed at) : సండే ప్రింటింగ్ ప్రెస్ (Sunday Printing Press)3-4297, సరస్వతి కాంప్లెక్స్, SVN కాలనీ, గుంటూరు,ఆంధ్రప్రదేశ్ – 522006.